శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మద్దూరుపాడులో రైస్ మిల్లుపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు రైస్ మిల్లుపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 332 రేషన్ బియ్యం బస్తాల్ని, బొలేరో ట్రక్కు వాహనాన్ని పట్టుకున్నారు. ఈ దాడుల్లో రైస్ మిల్లు లీజుదారుడు జెకె రైస్ ట్రేడర్ అధినేత కొమరా జయకృష్ణను అదుపులోకి తీసుకున్నారు. మరో నలుగురిపై కేసులు నమోదు చేశారు. దాడుల సమయంలో రైస్ మిల్లులో వున్న ధాన్యం, బియ్యం, నూకలు తదితర వాటికి సంబంధించి 72 లక్షల 62 వేల 500 రూపాయల సొత్తును సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. కొమరా జయకృష్ణతో పాటు కె.మాధవ, శ్రీనివాసులురెడ్డి, బాసం కొండలరావు, ఉప్పాల ప్రభాకర్‌లపై కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు సుధాకర్‌రెడ్డి, పెంచలరెడ్డి, కమర్షియల్ టాక్స్ అధికారి విష్ణు,ఫారెస్ట్ అధికారితో పాటు కావలి సివిఎస్ డిటి పొనుగోటి వెంకట్రామిరెడ్డి, కావలి పోలీసులు పాల్గొన్నారు. రేషన్ బియ్యం బస్తాలు తరలిస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో 50 కేజిల తూకం కల్గిన 332 రేషన్ బియ్యం బస్తాలు గుర్తించడం జరిగిందన్నారు. రైస్ మిల్లును సీజ్ చేసి ఐదు మందిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ దాడులతో ఒక్కసారిగా రేషన్ బియ్యం బస్తాల వ్యాపారం చేస్తున్న రైస్ మిల్లర్లు, వ్యాపారస్తులు ఆదివారం రాత్రి నుంచి సోమవారం దాకా జాగ్రత్తలు తీసుకున్నారన్న ప్రచారం సాగుతుంది.

## కావలి శివాలయం వద్ద మత్స్యకారుడు మృతి



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త** కావలి పట్టణం పాతవూరులోని శివాలయం బయట బంకు వద్ద కావలి రూరల్ మండలం పెదనట్టుకు చెందిన మత్స్యకారుడు వాయిల రమణయ్య మృతదేహాన్ని సోమవారం గుర్తించారు. వన్‌టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి.పెదనట్టు గ్రామానికి చెందిన వాయిల రమణయ్య రొయ్యల గుంటలు సాగుచేస్తూ ఆర్థికంగా నష్టపోయాడన్నారు.ఇంటికి అప్పుడప్పుడు వెళ్తూ మద్యానికి బానిసయ్యాడన్నారు.శివాలయం సమీపంలో మృతదేహమై కనిపించాడన్నారు. పోస్టుమార్టమ్ నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు.

## జనసేనాని యాత్ర విజయవంతం కావాలంటూ భారీ ర్యాలీ



**నెల్లూరు,జూన్12 ప్రభాతవార్త-విద్య** తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఈనెల 14నుండి ప్రారంభించనున్న వారాహి యాత్రతో రాజకీయ విప్లవం రానుందని జనసేన జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. పవన్ ప్రజా యాత్ర ప్రస్థానం దిగ్విజయంగా జరగాలని కోరుకుంటూ సోమవారం నగరంలోని స్థానిక విఆర్‌సిగ్రౌండ్స్‌ను గునుకుల ఆధ్వర్యంలో భారీ మోటారుసైకిళ్లర్యాలీ నిర్వహించారు. దర్గామిట్టలోని శబరి శ్రీరామక్షేత్రంలో అర్చక స్వాముల ఆశీర్వాదలు, వేద పండితుల ప్రత్యేక పూజలు అనంతరం 108 టెంకాయలు స్వామివారికి సమర్పించి పవన్‌యాత్ర నిర్విరామంగా సాగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు రాష్ట్రంలో రానున్నది పవన్ ప్రజా ప్రభుత్వమేనన్నారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో అందరూ భాగసా్వములు కావాలని కోరారు. రాష్ట్రంలోని ప్రజలను కులాలు, మతాలు, వర్గాల వారీగా విడదీసి పాలించే నీతిమాలిన రాజకీయాలకు స్వస్థిపలకాల్సిన అసవరం ఉందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలను పాలించే అర్హత లేదని దుయ్యబట్టారు. ఎన్నికల హామీలను అమలు చేయలేని జగన్‌కు రానున్న రోజుల్లో ప్రజలు బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. సిపిఎస్ రద్దు పేరుదో ఉద్యోగులను, సంపూర్ణ మద ్యపానం రద్దు పేరుతో మహిళలను, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులైజేషన్ అంటూ సిబ్బందిని మోసగించారన్నారు.

అర కొరగా హామీలు చేస్తూ నమ్మక ద్రోహానికి పాల్పడారన్నారు. నిత్యావసరాలు ధరలు పెరిగి అల్లాడుతన్న ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారిపై మరిన్ని భారాలు మెపి వారి జీవితాలను దర్భర స్థితిలోని నెట్టేస్తుందన్నారు. అలాలోచిన నిర్షయాలను తీసుకుని అర్థంలేని సంక్షేమాలను ప్రవేవ పెట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ధ్వజమెత్తారు. వీటిని నివారించి ప్రజల్లో చైతనం రగిలించేందుకు తమ అదినేత ఈనెల 14నుండి అన్నవరం సత్యనారాయణస్వామి సా క్షిగా ప్రారిభించనున్న యాత్ర దిగ్విజంగా సాగాలని ఇందుకోసం ప్రజలు సహకింరి ఆదరించాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం విలాసవంతమైన జీవితాన్ని వదులుకుని గత 10 సంవత్సరాలుగా పోరాటాలు సాగిస్తున్న అధినేతను గెలిపించుకోవాల్సిన బాధ్యతన అందరిపై ఉందన్నారు.అనంతరం పవన్ ప్రయా యాత్రకు సంభంధించిన వాల్‌పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. తొలుత విఆర్‌సి గ్రౌండ్స్ నుండి ప్రారంభమైన మోటారుసైకిళ్లర్యాలీ మద్రాసుబస్టాండు సెంటర్, ఆర్టీసీ, కెవిఆర్ సెంటర్, దర్గామిట్ట, ఎల్ఐసీ, కొండాయపాల్లెం మీదుగా శబరి శ్రీరామక్షేత్రం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, వర్షన్,షాజహాన్, హరి, మౌనేష్, హేమచంద్ర యాదవ్, బాలు, సాయి,ఖాషిఫ్, వెంకటేశ్వర్లు, రాజు, రాము, వంశీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి సన్నిధిలో నిర్విరామ నృత్య ప్రదర్శన



**నెల్లూరు,జూన్12 ప్రభాతవార్త-విద్య**నగరంలోని స్దానిక మూలాపేట శివాలయంలో ప్రముఖ భరతనాణ్య క్రీడాకారిణి నల్లంగు భవ్యహాసిని మూడు గంటలపాటూ నిర్వరామంగా చేసిన నృత్య ప్రదన్శ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ముక్కంఠికి ఇష్టమన సోమవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ ప్రదర్శనను తిలకించేందుకు పుర ప్రముఖులు,ప్రజలు విశేషంగా వచ్చారు.ఆలయ పురోహితులు, అర్చక స్వాములు, కార్పోరేటర్ నూనే మల్లిఖార్జున యాదవ్, కాళాకారిని తల్లిదండ్రులు చెంచులక్ష్మీ, సునీల్‌కుమార్‌లు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రదర్శనను ప్రారంబించారు.

ఈ సందర్భంగా కార్పోరేటర్ నూనే మల్లిఖార్జున యాదవ్ మాట్లాడుతు 7వ తరగతి చదువుతన్న చిన్నారి భవ్యహాసిని అకుంటిత దీక్షతో నిర్విరామంగా ప్రదర్శలను ఇవ్వటం హర్షనీయమన్నారు. ఆరు రోజులు 18గంటల నృత్య ప్రదర్శన చేయటం అంత సులువైన పని కాదని దీనిని పూర్తిచేసేందుకు నాణ్యంపై మక్కువ,కఠోర శ్రమ అవసరమన్నారు. అనంతరం హాసిని తల్లిదండ్రులు మాట్లాడుతు ఈనెల 10న శబరి శ్రీరామక్షేత్రంలో, నేడు మూలాపేట శివాలయంలో నృత ్యప్రదర్శన జరిగిందన్నారు. 15న గాంధీబొమ్మ దగ్గర గల సాయిబాబా మందిరంలో, 18న శ్రీ తల్పగిరి రంగనాధుని ఆలయంలో, 23, శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో , వచ్చేనెల 3న దర్గామిట్ట అష్టలక్ష్మీఆలయంలో ఒక్కొ ఆలయంలో మూడు గంటలపాటూ నిర్విరామంగా నృత్య ప్రదర్శలను చేయేనున్నామన్నారు. అందరూ తమ చిన్నారిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన విదాధ్యరి



**నెల్లూరు జూన్ 12, ప్రభాతవార్త-వైద్యం** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖను ప్రస్తుత ట్రైనీ కలెక్టర్ గొబ్బిళ్ళ.విద్యాధరి ఆదివారం సందర్శించారు. అక్కడ బ్లడ్ బ్యాంక్, తలస్సీమియా సెంటర్, స్పాస్టిక్ సెంటర్‌లను పరిశీలించారు. రెడ్‌క్రాస్ ద్వారా చేస్తున్న సేవలను పి.మస్తానయ్య, జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎస్.సీత, కన్వీనర్, తలస్సీమియా సెంటర్ పి.గురునాథరావు, ప్రిన్సిపల్, స్పాస్టిక్ సెంటర్, రెడ్‌క్రాస్ సిబ్బంది ఆమెకు వివరించారు. ఆమె స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

# ప్రభుత్వ రూపురేఖలు మారుస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి

**నెల్లూరు,జూన్12 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలో నాణ్యమైన విద్య అందరికి సమానంగా అందాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను సమూలంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మార్పు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తోటపల్లి గూడూరు మండలం ఈదూరు మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. నాడు-నేడు ద్వారా రాష్ట్రంలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేయటం జరిగిందన్నారు. అన్నీ సౌకర్యాలను అందులో కల్పించటం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాలలు పునఃప్రారంభించిన రోజునే విద్యార్ధులకు విద్యాకానుక కిట్లను పంపిణీ చేయటం గర్వకారణ మన్నారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించేందకు ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా ఇంగ్లీషుమీడియం ప్రవేవపెట్టిన గతన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. విద్యారు ్ధల అందరూ బాగా చదివి ప్రయోజకులు కావాలని కోరారు. అనంతరం విద్యార్థులకు జననన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ,జిల్లా కలెక్టర్ హరినారాయణన్, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మాతృభాషకు అందరూ పునరంకితం కావాలి



**-భాషపై పట్టుకోసం గురువులిచ్చిన ప్రోత్సాహం మరువలేనిది**
**-గురువులను గౌరవించుకోవటం అంటే మాతృసేవచేయటమే**
**-భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరకు వెంకయ్యనాయుడు వెల్లడి**

**నెల్లూరు,జూన్12 ప్రభాతవార్త-విద్య** ప్రతి ఒక్కరు మాతృబాషకు పునరంకితం కావాల్సిన ఆవశ్యకత ఉందని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరకు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. విఆర్ కళాశాలలో మెంకయ్య గురువువైన మోపూరు వేణుగోపాలయ్య జ్ఞాపకార్థం నగరంలో ఏర్పాటుచేసిన గురువులకు వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మోపూరు జీవిత విషేషాలతో రచించిన ప్రవచన సుధాకరుని వేనునాదం పుస్కాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మాతృభాషలోనే మన భావాలను సమగ్రంగా వివరించగలుగుతామన్నారు. తొలుత మాతృబాష, తరువాత సోధరభాష, అటు పిమ్మట పరభాషలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. విద్యాబుద్దులు నేర్పించి, సమాజంలో మంచి వ్యక్తులుగా తీర్థిదిద్దే గురువులను గ్రౌరవించుకోవాల్సిన అవసరం ఉందని, గురువులను గౌరవించుకోవటం అంటే తల్ ్లదండ్రులకు పూజచేయటమే నన్నారు. గురువులు ,తల్లిదండ్రులు, సహచరుల పేరిట ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కష్టపడి, ఇష్టపడి పనిచేయటానికి మించిన విజయరహస్యం మరోకటి లేదన్నారు. తన జీవితాన్ని, రాజకీయ దిశామార్గాన్ని,తీర్చి దిద్దిన గురువులను స్ఫర్శించుకున్న ప్రతి స్ఫ ్దరి కృతజ్ఞతా భావంతో మనస్సు నిండిపోతుందన్నారు. తనను అందరూ బాషపై పట్టు ఎక్కువ అని కొనియాడుతారని, అటువంటి బాషపై తను పట్టు సాధించటం కోసం తనకు తన గురువులు అందించిన ప్రోత్సాహంమరువ లేదనిద న్నారు. విద్యార్థుల జీవితాలను తీర్ధదిద్దేందుకు గురువులు చూపే చొరవ స్ఫూర్తిదాయకమని, అప్పట్లో పాఠాలు చెప్పే తీరు విభినంగా ఉండేదని తన్న చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకున్నారు. తనలో వచ్చిన విషయ పరిజ్ఞానం స్వయం కృషి అయినా భాషా పరిజ్ఞానం మాత్రం గురువుల వల్లే చేకూరిందన్నారు. తాను ఇంతవానిగా చచేసిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మోపూరు చిత్రపఠానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విఆర్.కళాశాల విశ్రాంత అధ్యాపకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీ నారసింహ సుదర్శన హోమం



కలువాయి జూన్ 12 ప్రభాతవార్త మండలకేంద్రమైన కలువాయిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం నందు సోమవారంఆలయ వ్యవస్థాపకులు నరసయ్యస్వామి ఆద్వర్యంలో వేదపండితులు సోమశేఖరస్వామి బానుఅబిలు శ్రీలక్ష్మీ నారసింహ సుదర్శన హోమం ను వైభవంగా నిర్వహించారు.ఇందులో భాగంగా వేకోజామున సుప్రబాతసేవ తిరు ఆరాధన,వేదదివ్య ప్రభంద పారాయణంతిరు ఆరాధన,ఆశీర్వచనం నిర్వహించారు. అదే విధంగా విశ్వకేశన ఆరాదన ,పుణ్యాహవచనం,రక్షాబంధనం నిర్వహించారు. అనంతరం నైవేద్యం,తీర్థగోష్ఠి , అనంతరం పూర్ణాహుతి హోమంలోసమర్పించారు.రెండు రోజులుపాటు నిర్వహించే ఈకార్యక్రమం లోక కళ్యాణార్ధం రాష్ట్ర అభివృది ్ధకోసం ఈ సుదర్శన హోమం పూజా కార్యక్రమాన్ని ఆలయం నందు నిర్వహించడం జరిగిందని ఆలయ నిర్వాహకులు,వేద పండితులు తెలిపారు.మద్యహ్నం ఆలయం నందు భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.భక్తులు ఈకార్యక్రమంలో పాల్గోని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. సుదర్శన హోమం విశిష్టతను అర్చకులు భక్తులకు తెలియజేశారు.

## పతి భక్తికి ప్రతిరూపం వెంగమాంబ పేరంటాళ్ళు



వరికుంటపాడు,జూన్12,ప్రభాతవార్తఃదుత్తలూరు మండలంలోని నర్రవాడ వెంగమాంబ తిరునాళ్ళలో భాగంగ రెండవరోజైన సోమవారం వేలాదిమంది భక్తులుఅమ్మవారిని దర్శించుకొని తమ భక్తిని చాటుకున్నారు.ఉదయం సుప్రభాతసేవ,గణపతిపూజా,ప్రత్యేకాభిషేకాలు,హోమాలు నిర్వహించారు.వెంగమాంబ దంపతులను ప్రత్యేకపూలతో అలంకరించారు.అమ్మవారకి ప్రీతిపాత్రమైన పసుపు,కుంకుమతో అలంకరించారు.అమ్మవారి అగ్నిగుండంనందు భక్తులు కొబ్బరిని వేసి ప్రదక్షణలుచేస్తూ భక్తిని చాటుకున్నారు.పతిభక్తికి ప్రతిరూపంగ వెంగమాంబను భక్తులు ఆరాదిస్తారు.వైభవంగ గ్రామోత్సవం...సోమవారం రాత్రి అమ్మవారి గ్రామోత్సవం వైభవంగ జరిగింది.వడ్డిపాళెంలోని వెంగమాంబ పెట్టింటినుంచి ప్రత్యేక అలంకరణతో ప్రారంబమైన ఈఉత్సవం నర్రవాడ చుట్టుప్రక్కల గ్రామాలమీదుగ వెంగమాంబ ఆలయంవద్దకు చేరింది.గ్రామోత్సవంలో బైనీడీల వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగ నిలిచాయి.ఉదయగిరి సి.ఐ గిరిబాబు,దుత్తలూరు ఎస్.ఐ ప్రభాకర్ ఆద్వర్యంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటుచేశారు.

# మంత్రి పదవి రాగానే భారీ అవినీతి

**నెల్లూరు జూన్ 12, ప్రభాతవార్త-వైద్యం** మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అగ్రికల్చర్ పదవిని పొందిన మరుక్షణమే భారీగా అవినీతి పెరిగిపోయిందని, దానిపై సీఎం జగన్‌కి, ఎస్సీ కార్పొరేషన్ ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ లేఖ రాయడమే అందుకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అవినీతి ఉంటే అదుపు చేయాల్సిపోయి, ప్రస్తుతం లైసెన్స్‌డ్ అవినీతికి పచ్చజెండా ఊపేశాడని ఆరోపించారు. గత మూడురోజుల క్రితం ఆ కార్పొరేషన్ ఛైర్మన్ నవీన్ రైతుల పరికరాలు యాంత్రీకరణలపై భారీ కుంభకోణం జరుగుతోందని స్వయానా వైసీపీ నాయకులు నవీన్ యాక్షన్ తీసుకోమని లేఖ రాయడం జరిగింది. ఎస్సీ రైతులు మాకు ఆ పనిముట్లు వద్దని ఆయాల కార్యాలయాల వద్ద ధర్నాకు దిగడం జరిగిందన్నారు. ఎస్సీ రైతు సాధికారక సంస్థ రైతుల యాంత్రీకరణ నిధులను రూ.24 కోట్లు వెనక్కి ఇచ్చేయమని కోరడం జరిగిందన్నారు. పనిముట్లు నాశిరకమని ఆ సంస్థ ఆరోపించడం జరిగిందని చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. గతంలో రూ.100కోట్లు ఎఫ్‌డీలు ఉండేవి, యంత్ర పరికరాల సరఫరాదారులకు వైసీపీ ఏర్పడ్డాక యంత్ర పరికరాలు పంపిణీ, ఇండెంట్ లేకుండా అడ్వాన్సులు ఇస్తున్నారన్నారు. రూ.13కోట్లకు స్ప్రేయర్లు, టార్పాలిన్లు కొనుగోలు చేసి మార్కెట్ ధరల కన్నా అదనపు ధరలకు అమ్మాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ఉద్యోగులు ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారు. కేంద్రాల హెడ్ ఆఫీసుల ముందు ధర్నాకు దిగారని ఆయన వివరించారు. ఇవి నేను చేస్తున్న ఆరోపణలు కాదని, వ్యవసాయశాఖలో ఉన్న ఉద్యోగులు, ఆశాఖ చైర్మన్లు వెల్లడించడం జరిగిందని ఆయన అన్నారు. ఏపీ స్టేట్ ఏండీ ఎస్సీ కార్పొరేషన్ మా డబ్బులు మాకిచ్చేయని లేఖ రాశారని చెప్పారు. ప్యాడీ రేపర్స్ 42 కొనుగోలు చేస్తే కనీసం 22 నాశిరకమని తేలిందన్నారు.



కోర్టు ఫైల్ దొంగ, దళితుల పొలం కబ్జా, కల్తీ మద్యం ముద్దాయికి వ్యవసాయశాఖామంత్రిగా ఇవ్వడం మన రాష్ట్రానికి పట్టిన దౌర్భాగమన్నారు. గతంలో రైతులకు ట్రాక్టర్ రూ.5లక్షలు 50వేలు ఉండేవాటిని ప్రతి దానిపై లక్షరూపాయలను పెంచి కొనుగోలు చేస్తున్నారని విమర్శించాడు. గతంలో టీడీపీ హయాంలో 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరానికి గాను 23,500వేల రైతు రధాలు రెండేళ్ళలో రైతులకు అందించామని, వైసీపీ నాలుగేళ్ళలో జగన్ జెండా ఊపితో కనీసం ఆరువేలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఒక్క ఏడాదిలో యాంత్రీకరణకి రూ.670కోట్లు ఖర్చు పెట్టామని, ఏడాదిలో మైక్రో ఇరిగేషన్‌లో రూ.1290కోట్లు, మైక్రో న్యూట్రియన్స్ ఉచితంగా ఇచ్చామన్నారు. భూసార పరీక్షలు చేసి జింకు, జిప్సం ఉచితంగా అందిచామన్నారు. భూసార పరీక్షలు, మందులను సైతం పూర్తిగా ఆపేశారన్నారు. డ్రిప్ ఇరిగేషన్, మెకనైజేషన్ లేదని, దాని బదులు వ్యవసాయశాఖ మూతపడిందని చెప్పండని దుయ్యబట్టారు. మూతపడిపోయిన శాఖకి ఇక మంత్రి ఎందుకు కని కాకాణి వెనకముందు సైరన్ బండ్లు ఎందుకని సోమిరెడ్డి ఏద్దేవా చేశాడు. గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆగ్రోస్‌లో సుమారు రూ.200 కోట్ల దోపిడీ జరిగిందన్నారు. రైతుల అభ్యున్నతి కోసం మంత్రి అయిన తరువాత కాకాణి నువ్వు ప్రత్యేక జీవోలను ఏమైనా విడుదల చేశావాని ప్రశ్నించాడు. రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకోవడంలో దేశంలో 2వస్థానంలో ఆంధ్రా ఉందని కేంద్రమంత్రి అమిత్‌షా చెప్పాడాని దానికి జగన్, కాకాణిలు ఏమి సమాధానం చెపతారన్నారు. రైతు తలసరి గతంలో రూ.74వేలు అప్పు ఉంటే ప్రస్తుతం రూ.2లక్షల 50వేలకి జగన్ ప్రభుత్వంలో చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది టీడీపీ స్టేట్‌మెంట్ కాదని మీ నేతలు చెప్పినది కాదని, శాఖలోని ఉద్యోగులు చెప్పినారని, ఒక లక్షా 45 వేలకోట్లు రైతుల అభ్యున్నతికి ఖర్చు చేయడం జరిగిందని అబద్ధాలు చెప్పడం కాదని, ఈ నాలుగేళ్ళలో రైతుల కోసం రూ.37వేలకోట్లను మాత్రమే ఖర్చు చేయడం జరిగిందన్నారు.

మీటర్లలో రూ.17వేలకోట్ల కుంభకోణం, ఆగ్రోస్‌లో కుంభకోణం ఇక ఏమి మిగిలిందన్నారు. నెల్లూరులో మిల్లింగ్ చార్జీలు, హమాలీలకు, గోనె సంచులు డబ్బులు, రవాణ డబ్బులు ఎంత భాకీలు ఉన్నాయో దమ్ముంటే చెప్పాలని, దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో 24గంటలు వ్యవసాయానికి కరెంటు అందిస్తూ మీటర్లు అవసరం లేదని, ఇక్కడ 7గంటలు విద్యుత్ ఇస్తుంటే రూ.7వేలకోట్ల ఆయన బినామీ షిర్డీ సాయి కంపెనీకి ముట్టచెప్పాడన్నారు. కోట్లాది కుంభకోణాల్లో మంత్రి కాకాణి హస్తం లేకుండా ఉందాని ప్రశ్నించారు. తక్షణమే సీఎంకి ఏ మాత్రం రైతుల మీద ప్రేమ, గౌరవం ఉంటే వెంటనే విచారణ చేసి మంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డిని భర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నీకు దమ్ములేకపోతే ఆశాఖ నుంచైనా మార్చి పనికిరాని శాఖనన్నా కాకాణికి అంటగంటమని సోమిరెడ్డి మండిపడ్డారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు బొమ్మి.సురేంద్ర పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీ నారసింహ సుదర్శన హోమం



**కలువాయి జూన్ 12 ప్రభాతవార్త**: మండలకేంద్రమైన కలువాయిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం నందు సోమవారం ఆలయ వ్యవస్థాపకులు నరసయ్యస్వామి ఆద్వర్యంలో వేదపండితులు సోమశేఖరస్వామి బానుఅబిలు శ్రీలక్ష్మీ నారసింహ సుదర్శన హోమం ను వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వేకోజామున సుప్రబాతసేవ తిరు ఆరాధన,వేదదివ్య ప్రభంద పారాయణం తిరు ఆరాధన,ఆశీర్వచనం నిర్వహించారు. అదే విధంగా విశ్వకేశన ఆరాదన ,పుణ్యాహవచనం,రక్షాబంధనం నిర్వహించారు. అనంతరం నైవేద్యం,తీర్ధగోష్ఠి , అనంతరం పూర్ణాహుతి హోమంలో సమర్పించారు.రెండు రోజులుపాటు నిర్వహించే ఈకార్యక్రమం లోక కళ్యాణార్ధం రాష్ట్ర అభివృద్ది కోసం ఈ సుదర్శన హోమం పూజా కార్యక్రమాన్ని ఆలయం నందు నిర్వహించడం జరిగిందని ఆలయ నిర్వాహకులు,వేద పండితులు తెలిపారు.మధ్యహ్నం ఆలయం నందు భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. సుదర్శన హోమం విశిష్టతను అర్చకులు భక్తులకు తెలియజేశారు.

## టిబిని అరికడదాం



**చేజర్ల, జూన్12ప్రభాతవార్త**:టిబి వ్యాధిని అరికట్టేందుకు అందరూ సహకరించాలని చిత్తలూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ పి.నవీన్ , డాక్టర్ జ్యోతిలు పేర్కొన్నారు. సోమవారం చిత్తలూరు పిహెచ్‌సిలో ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ అభియాన్ పథకంలో భాగంగా రోగులకు ఉచితంగా ఫుడ్ బాస్కెట్స్‌ను అందజేశారు. జిల్లా డిటిసిఒ డాక్టర్ వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు వీటిని రోగులకు అందిజేశామన్నారు. ఇందులో 8రకాల ఆహార పదార్థాలు ఉంటాయన్నారు. వీటిని ఉపయోగించడం వలన టిబి పేషంట్లు త్వరగా కోలుకుంటారన్నారు. టిబి అంటువ్యాధి కాదని జాగ్రత్తలు తీసుకోవడం వలన టిబిని పూర్తిగా నివారించవచ్చని డాక్టర్ పేర్కొన్నారు. గల్ల పరిక్ష చేయించుకోవడం ద్వారా టిబి వ్యాదిని గుర్తించవచ్చని డాట్‌ల సహాయంతో అందుకు సంబంధించిన మందులను వాడుకొని వ్యాదిని నయం చేయవచ్చని వారు పేర్కొన్నారు. సోమవారం 5మంది పేషంట్లకు ఫుడ్‌బాస్కెట్స్‌ను ఉచితంగా అందజేశామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్ సి.హెచ్.శ్రీనివాసులురెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు ఎం.సత్యవతి, వి.సుప్రజ , ఆరోగ్యకార్యకర్త గొలగమూడి అరుణ , ఆశా కార్యకర్త ఎం.వసంత, ఫార్మాసిస్ట్ మధుసూధన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన అర్జీదారులకు భోజన ప్యాకెట్లు, మజ్జిగ పంపిణీ



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త**: కావలి ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో సోమవారం స్పందన అర్జీదారులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు, కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి మాట్లాడారు. కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్ చేపట్టిన స్పందన అర్జీదారులకు భోజనం, మజ్జిగ పంపిణీ పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆర్డీవో చేపట్టిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందన్నారు. దాతలు ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. ఒంగోలు అమ్మనాన్న సేవా సంస్థ నిర్వాహకుడు సుందరశెట్టి రమేష్‌కుమార్ స్వచ్ఛందంగా ఈ రోజు ముందుకు వచ్చి అర్జీదారులకు మజ్జిగ, భోజన ప్యాకెట్లను సమకూర్చారన్నారు. దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు పల్లకి లోకేశ్వరరెడ్డి, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్ళ లబ్దిదారుల ఇబ్బందులు వర్ణణాతీతం



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త**: కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు టిడ్కో ఇళ్లల్లో చేరిన లబ్దిదారులు నానా ఇబ్బందులుపడుతున్నారని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. సోమవారం జనసేన పార్టీ నేతలతో టిడ్కో ఇళ్లను ఆయన పరిశీలించారు. ఇళ్ళలో చేరిన గృహస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ఆనాడు టిడిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాకరంగా టిడ్కో ఇళ్ళను నిర్మించిందన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో ఈ ఇళ్లను లబ్దిదారులకు కట్టబెట్టకుండా మూలనపడేశారన్నారు. దీంతో చాలా ఇళ్ళ ద్వారబందాలు చెదలు పట్టాయన్నారు. కనీసం నీళ్ల వసతి కూడా లేదన్నారు. కరెంటు మీటర్ల వద్ద వైర్లు చోరీ చేశారన్నారు. వీధి దీపాలు లేక పాముల బెడదతో ఇప్పుడు చేరిన లబ్దిదారులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఇళ్లు అప్పగించే ముందు కనీస వసతులైన కరెంటు, నీరు సదుపాయం కల్పించకుండా ఇళ్ళల్లో ఎలా కాపురం చేస్తారని ఆయన ప్రశ్నించారు. గత నాలుగేళ్లుగా అద్దె ఇళ్లల్లో బాడుగులు చెల్లిస్తూ తట్టుకోలేక ఈ టిడ్కో ఇళ్ళల్లో చేరడం జరిగిందన్నారు. ఇక్కడ చేరితే అన్ని సమస్యలుగానే వున్నాయన్నారు. టిడ్కో గృహాలకు వెంటనే అన్ని సదుపాయాలు కల్పించాలని అళహరి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, ఆలా శ్రీనాథ్, మస్తాన్, మణికంఠ, సుధీర్, వెంకయ్య, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య

**మనుబోలు, జూన్12,ప్రభాతవార్త**:మండలంలోని గురువిందపూడి గ్రామంలో అలేఖ్యఅనే మహిళ పురుగుల మందు త్రాగి ప్రాణాలు తీసుకుంది.పోలీసుల కదనం మేరకు వివరాలిలావున్నాయి.గురివిందపూడి గ్రామంలో ఇంట్లో గొడవలతో అలేఖ్య అనేమహిళ ఆదివారం పురుగులమందు త్రాగింది.ఆమెను నెల్లూను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతు సోమవారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.ఎస్.ముత్యాలరాజు కేసు నమోదుచేసి ధర్యాప్తుచేస్తున్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణి

**వరికుంటపాడు, జూన్12,ప్రభాతవార్త**:స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ప్రారంభంరోజే జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీకి శ్రీకారంచుట్టారు.పేరెంట్స్ కమిటికోఆప్షన్ మెంబర్ అనుమాల ప్రభాకర్‌రెడ్డి ఆద్వర్యంలో హెచ్.ఎం కె.డేవిడ్ అధ్యక్షతన పంపిణీచేశారు.విద్యార్దులకు జె.వి.కె కిట్లు విద్యాప్రమాణాలు పెంచ దానికి దోహదపడతాయని జట్.పి.టి.సి చిట్టమూరు అనితమ్మ తెలిపారు.విద్యారంగం అభివృద్ధికి నాడు, నేడు కార్యక్రమం విద్యాకానుక,అమ్మఒడి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషిని వై.సి.పిసీనియర్ నాయకుడు చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ కంచి పద్మమ్మ, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి,మాజీ ఎం.పి.పి చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి,నెట్‌క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్,పేరెంట్స్ కమిటి ఛైర్మన్ సునీత ఆద్వర్యంలో జరిగింది.ఒకేషనల్ టీచర్ శిఖరం చంద్రశేఖ మృతిపట్ల సంతాపం ప్రకటించారు.

## శిశుగృహ,బాలసదనంలను సదర్శించిన అసిస్టెంట్ కలెక్టర్



**నెల్లూరుటౌన్, జూన్12, ప్రభాతవార్త** : జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు కార్యాలయం సమీపంలోని శిశుగృహ,బాలసదనంలను సోమవారం సాయంత్రం అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి ఆకస్మికంగా సందర్శించారు.అమె వెంట జిల్లా ఐసీడీయస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.సౌజన్య ఉన్నారు.

## విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న జగన్



**వరికుంటపాడు, జూన్12, ప్రభాతవార్త**:రాష్ట్రంలో విద్యాభివృద్ధికోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతగానో కృషిచేస్తున్నారని జట్.పి.టి.సి సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర, తూర్పుబోయమడుగుల సర్పంచ్ నాగ రాజు,వరికుంటపాడు సర్పంచ్ దిలీఫ్‌కుమార్,మండల వైస్ ఎం.పి.పి దేవనబోయిన మధులు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఉన్నతపాఠశాలలో రామాపురం ఉన్నతపాఠశాలలో ,తూర్పుబోయ మడుగుల ప్రాదమికోన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుకనువిద్యార్దులకు అందజేశారు.ఈసందర్బంగ జట్.పి.టి.సి రావెళ్ళ నాగేంద్ర మాట్లాడుతు విద్యకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వేలకోట్లు ఖర్చుపెట్టి విద్యా కానుక, నాడు,నేడు వంటి పదకాలను చేపట్టి విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నారన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భో జనం... మండలంలోని జడదేవి ఉన్నతపాఠశాల విద్యార్దులకు సర్పంచ్ కామేపల్లి పద్మజ,సొసైటి అధ్యక్షుదు కామేపల్లి వెంకటరత్నందంపతుల ఆద్వర్యంలో నాణ్యమైన భోజనం అందించేవిదంగ మసూరబియ్యంను అందించనున్నట్లు వారు తెలిపారు.సోమవారం పాఠశాలలో జరిగిన విద్యాకానుకపంపిణ కార్యక్రమంలో సొసైటి అద్యక్షుదు కామేపల్లి వెంకటరత్నం తనదాతృత్వాన్ని చాటుకుంట బియ్యాన్ని అందిస్తున్నట్టు ప్రకటించారు.ఆయా కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు శ్రీనివాసులరెడ్డి,రమేష్‌బాబు,సొసైటి డైరెక్టర్ నాగిరెడ్డి ఉపాద్యయులు ఎస్.కె కరిముల్ల,చంద్రశేఖర్‌రెడ్డి,మౌలాలి,ఉప్పు కొండయ్య, పాల్గొన్నారు.

## వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన



రాపూరు,జూన్12ప్రభాతవార్త మం డలకేంద్రమైన రాపూరులోని కొత్తపేటలో వున్న శ్రీ వరసిద్ది వినాయకస్వామి వారి ఆలయ ప్రాంగ ణంలోసోమవారం శ్రీ అభయాంజ నేయ స్వామి వారి విగ్రహ ప్రతి ష్టాపన వైభవంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వ హించారు. అనంతరం అభయాంజ నేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట వేదపండితులు,వేదమంత్రోచ్చరణలమద్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమ్రకంలో ఆలయ ప్రధానార్చకులు సురావర్జుల నాగరాజు స్వామి, వేదపండితులు,ఆలయ అభివృద్ది కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ రవాణా అరికట్టాలంటూ కలెక్టర్ కు ఫిర్యాదు



**నెల్లూరు, జూన్12 ప్రభాతవార్త-కార్పొరేషన్** నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో అక్రమ గ్రావెల్ రవాణాను అరికట్టాలని కోరుతూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్, సర్వేపల్లి జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ లు సోమవారం జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌ను కలిసి వితని పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు సహజవనరులే కేంద్రంగా, అధికారమే అనుమతులుగా , అక్రమార్జనే లక్ష్యంగా ప్రకృతీ వైపరిత్యాలను, ప్రజల ప్రాణాలను లెక్కచేకుండా ఈ ప్రాంతంలో వైకాపా నాయకులు మట్టి, ఇసుక, గ్రావెల్ లను తవ్వి ఇష్టాను సారంగా అక్రమ రవానా చేస్తున్నారని ఆరోపించారు. అడ్డువచ్చి, ప్రశ్నించిన వారిపైనే వైకాపా నాయులు తప్పుడు కేసులు నమోదు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సర్వేపల్లి, గూడూరు,కోవూరు నియోజకవర్గాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే అనేకమార్లు మైనింగ్,పోలీసు,రెవెన్యూ శాఖల్లో ఫిర్యాదుచేసినా ఫలితం లేదని వాపోయారు. గత నాలుగేళ్లపాలనలో 40ఏళ్ల అవినీతి సొమ్మును వైకాపా నాయులు అర్జించారని ఆరోపించారు. వెంటనే నిజానిజాలను వెలికితీసి గ్రావెల్ అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, ప్రశాంత్‌గౌడ్, రాజా, ఖలీల్, ప్రసన్న,మౌనేష్, హేమంత్,కార్తీక్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయ్యాలంటూ వినతి



నెల్లూరు,జూన్12 ప్రభాతవార్త-కార్పొరేషన్ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్‌చేయ్యాలని కోరుతూ సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా యూనియన్ జిల్లా క్యాదర్శి పెంచల నరసయ్యమాట్లాడుతు గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ అధికారంలోని వచ్చిన వెంటనే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. సమాన పనికి సమాన వేతనం కూడా ఇవ్వటం జరుగుతుందని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ నేడు 2014 ముందు ఉన్న కాంట్రాక్టు కార్మికులను మాత్రమే పర్మినెంట్ చేస్తామనటం దారుణమన్నారు. మున్సిపల్ కార్మికులకుగా పనిచేస్తున్న 90శాతం మంది దళిత గిరిజనులేనని, అత్యంత పేద జీవితాన్ని గడుపుతూకూడా ఉద్యోగ బరోసా వస్తుందనే ఇన్నిరోజులు వారు విధులు నిర్వహించటం జరిగిందన్నారు. తక్షణం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేచ్చి ఉద్యోగాలుపర్మినెంట్ చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరారావు, కిన్నెర కుమార్, కొండా ప్రసాద్, చెన్నయ్య, మారుతి తదితరులు పాల్గొన్నారు.

పోర్టు కార్మికులకు మెరుగైన వేతనాలు ఇప్పించాలి: అధానికృష్ణపట్నం పోర్టులో పనిచేస్తున్న కార్మికులకు యాజమాన్యం నుండి మెరుగన వేతనాలు, ఇంక్రిమెట్స్ ఇప్పించాలని కోరుతూ పోర్టు వర్కర్స్‌యూనియర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హరినాయాణన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా సంఘ గౌరవాధ్యక్షులు ఎం.మోహనరావు మాట్లాడుతు పోర్టు పరిధిలో ఇప్పటి వరకు కార్మికులకు సాధారణ వేతనాలు , అతి సాధారణ ఇంక్రిమెట్స్ ఇస్తూ 12 గంటలు పనిచేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికులను విభజించి వారి శ్రమను దోచుకుంటున్నారన్నారు. వెంటనే కలెక్టర్ విచారణ చేపట్టి కార్మికులు న్యాయం చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరారవు, గోగుల శ్రీనివాసులు, అల్లాడి గోపాల్, కిన్నెర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో ఆర్డీవోకు మొరపెట్టుకున్న మహిళ



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త** కావలి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమం లో కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం గ్రామానికి చెందిన మర్రి శేషమ్మ ఆర్డీవోకు అర్జీ ఇచ్చి గగ్గోలు పెట్టారు. చెన్నాయపాళెంలో తన సాగుబడిలో వున్న పొలం విషయంలో విఆర్వో రాజకీయం చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తనకు న్యాయం చేయాలంటూ ఆ మహిళ వాపో యింది. ఈ స్పందనలో వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు. అయితే అధికారులు ఫుల్...అర్జీలు రెండే చోటు చేసుకోవడంతో అధికారుల పరిపాలన తీరుతెన్నులకు ఈ అర్జీలే నిదర్శనమంటూ విమర్శలే వెల్లువెత్తుతున్నాయి.

## "చిరు"తో మాజీ మంత్రులు నారాయణ, గంటాల బేటీ



నెల్లూరు,జూన్12 ప్రభాతవార్త-విద్య పద్మ భూషణ్, మెగాస్టార్ చిరంజీవితో రాష్ట్ర మాజీ మంత్రులు పి.నారాయణ, గంటా శ్రీనివాసరావులు విజయవాడలో ఓ వివాహవేడుకల్లో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారాయణ చిరంజీవికి పుష్పగుచ్చాలని అందించి సత్కరించారు. రానున్న ఎన్నికల్లో నారాయణ నెల్లూరు నగరం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న తరుణంలో ఆయన,ఆయన వియంకులైన గంటాశ్రీనివాసరావుతో కలిసి చిరుతో బేటీ అవ్వటం ప్రస్తుతం చర్చనీయ అంశంగా మారింది.కాగా కొన్ని రాజకీయమైన అంశాలు, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు తదితర అంశాలపై వీరు చిరుతో చర్చించినట్లు సమాచారం.

## వేపినాపిలో వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన



వేపినాపి(రాపూరు),జూన్12ప్రభాతవార్త మండలంలోని వేపినాపి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ స్వామి ఆలయంలో సోమవాంవిగ్రహ ప్రతిష్టాపనా కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలునిర్వహించి సీతారామ స్వామి, లక్ష్మణ స్వామి,అంజనేయస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట,ప్రాణ ప్రతిష్ట,కళశ ప్రతిష్టాపనా కార్యక్రమాలనునిర్వహించారు. అనంతరం మందిరంలో శాంతి కళ్యాణం వైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మాజీ యం పీమేకపాటి రాజమోహన్ రెడ్డి దంపతులతో పాటు పాపకన్ను సోదరులు రాపూరు మాజీ సమితీ ఆధ్యక్షుడు పాపకన్ను రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి, రాపూరు సొసైటీ ఛైర్మన్ పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి, పాపకన్ను ప్రభాకర్ రెడ్డి, పాపకన్ను నిరంజన్ రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్దులకు జగనన్న విద్యాకానుక పంపిణీ



**రాపూరు, జూలై12ప్రభాతవర్త** మండలంలోని పంగిలి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్దులకు సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లనుగ్రామ సర్పంచ్ కూకాటీ లక్ష్మీదేవమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాఠశాల ప్రారంబం రోజే విద్యార్దులకు అవసరమైన పుస్తకాలు,బ్యాగులు,బూట్లు,నోటుపుస్తకాలు,యూనిఫామ్‌లు పంపిణీచేయడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్ధి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. మల్లమ్మగుంటలో మండలకేంద్రమైన రాపూరు పంచాయితీ పరిధిలోని మల్లమ్మగుంట ప్రాధమిక పాఠశాలలో జగనన్న విద్యాకానుకనురాపూరు గ్రామ సర్పంచ్ భూపతి జయమ్మ పంపిణీ చేశారు. ప్రతి విద్యార్ధి కష్టపడి చదువుకోని ఉన్నత స్థితికి చేరుకోవాలనిఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకుడు భూపతి జయరామయ్య,ప్రధానోపాధ్యాయులు దొరసానమ్మ,ఉపాధ్యాయుడు రాపూరు శ్రీనివాసులు తదితరులున్నారు.

## చెన్నైకు అక్రమ రవాణా అవుతున్న 9 ఎర్రచందనం దుంగలు స్వాదీనం



**రాపూరు, జూన్12ప్రభాతవార్త** వెలుగోండల నుండి చెన్నైకు అక్రమరవాణా అవుతున్న 9 ఎర్రచందనం దుంగలను,వాటిని తరలిస్తున్న కారు,నలుగురునిందితులను రాపూరు పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబందించి రాపూరు సర్కిల్ ఇనస్పేక్టర్ బి.కోటేశ్వర రావు,ఎస్ఐరంగనాథ్ గౌడ్‌తో కలసి సోమవారం విలేఖర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లా ఏస్పీ డాక్టర్ కె.తిరుమళేశ్వర రెడ్డి ఆదేశాలతో,ఆత్మకూరుడిఎస్‌పీ ఎన్.కోటిరెడ్డి పర్యవేక్షణలో ఆదివారం ఉదయం జాతియ రహదారి 565పై ఏపూరుకు సమీపంలో వున్న టోల్ గెట్‌వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏపూరు నుండి రాపూరు మీదుగా వస్తున్న కెఎ.04యంఎ.3453 కారును ఆపి తనిఖీ చేసి 4గరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని కారులో వున్న 9 ఎర్రచందనం దుంగలను పట్టుకోని కారును,రాపూరు పోలీస్ స్టేషన్‌కు తరిలించినట్లు తెలిపారు. వీరి నుండి ఐదు సెల్‌ఫోన్‌లు కూడా స్వాదీన పరచుకున్నట్లు తెలిపారు. నిందితులు తిరుపతిజిల్లా శ్రీకాళహస్తికి చెందిన షేక్ షబ్బీర్,షేక్ మున్నా, తమిళనాడుకు చెందిన మాణిక్యం గోవిందరాజ్,పచ్చి ముత్తు తీర్ధన్,లనిఈ మేరకు కేసు నమొదు చేసినట్లు తెలిపారు. ఎర్రచందనం దుంగలను,నిందులను చాకచక్యంగా పట్టుకున్న రాపూరుసిఐ,ఎస్ఐలతో పాటు, స్టేషన్ సిబ్బందిని ఆత్మకూరు డిఎస్పీ ఎన్.కోటిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## రాపూరులో స్పందన నిర్వహించిన తహశిల్దార్



**రాపూరు, జూన్12ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని యంపీడీఓ కార్యలయంలో స్పందన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ స్పందనలో తహశిల్దార్ సుభాషిణీతో పాటు, మండలంలోని వివిద శాఖలఅధికారులు పాల్గోని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగాత తహశిల్దార్ మాట్లాడుతూ గ్రామ స్ధాయిలో సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం మండల కార్యాలయంలో ఈ స్పందన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోని సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. అలాగే మండలంలోని అన్ని శాఖ అధికారులు సైతం తప్పని సరిగా ఈ స్పందనకు హాజరు కావాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యార్థులకు జగనన్న కిట్లు పంపిణీ



**ఉదయగిరి జూన్ 12 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాళెంగ్రామంలో గల గుంటుపల్లి కొండయ్య చౌదరి సుబ్బమ్మ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నతపాఠశాల నందు నూతన విద్యాసంవత్సరం సందర్భంగా జగనన్న విద్యాకానుక కిట్లు పంపీణి కార్యక్రమం జరిగింది. ప్రతి ఏటాలాగే జగనన్న విద్యాకానుకను అందిస్తు అందులో విద్యార్థులకు సంబంధించిన మూడు జతల దుస్తులు, బ్యాగు, పుస్తకాలు, షూస్, డిక్షనరీ, లాంటి విద్యాసామాగ్రి కిట్లను అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపల్లి భారతీ, పాఠశాల కమీటి చైర్మన్ షేక్ రియాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మావూలురు వెంకటేశ్వ ర్లు, ఉపాధ్యా యని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్స్యకారుడు మృతదేహాన్ని సందర్శించిన టిడిపి నేత మాలేపాటి



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ పెదనట్టు గ్రామానికి చెందిన వాయిల రమణయ్య మృతదేహాన్ని సోమవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సందర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. విషయం తెలుసుకున్న మాలేపాటి హుటాహుటిన సంఘటన ప్రదేశానికి తరలివెళ్లి కుటుంబ సభ్యులతో, గ్రామస్తులతో మాట్లాడి ఓదార్చారు. మాలేపాటితో పాటు వాయిల శ్రీను, నాగరాజు, గోపీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు ప్రజలు విసిగిపోయారు



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త** వైసిపి జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు ప్రజలు విసిగిపోయారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. కావలి బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపంలో 'భవిష్యత్‌కు గ్యారంటీ' కావలి టిడిపి నియోజకవర్గ చర్చా వేదిక విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోమిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నారా చంద్రబాబునాయుడుని తిరిగి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించేందుకు ప్రజలు సిద్ధమైపోయారన్నారు. వ్యవసాయ విద్యుత్ వినియోగానికి మీటర్లు బిగించి రైతులను నిలువునా ముంచాలని వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ సియం జగన్‌రెడ్డి పాలనలో మోటారు రేటు కంటే మీటరు రేటు ఎక్కువగా వుందని విమర్శించారు. ఒక్కొక్క శాఖలో అబద్దాలు చెప్పేందుకు సలహాదారుల పేరుతో పదిమంది మాయగాళ్ళను నియమించి ప్రజాధనాన్ని వైసిపి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని సోమిరెడ్డి దుయ్యబట్టారు. మహానాడు వేదికగా విడుదల చేసిన తొలి మేనిఫెస్టోకే వైసిపి నేతల ఫ్యాంట్లు తడిచిపోతున్నాయన్నారు. పూర్తి స్థాయి మేనిఫెస్టో విడుదల చేసిన నాడు వైసిపి నేతలు పరారు కావాల్సిందేనన్నారు. ఒక ఇంట్లో ఎంత మంది విద్యార్థులు వుంటే అంతమందికి 15 వేల రూపాయలు ఇస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారన్నారు. యువతకు నిరుద్యోగ భృతి గతంలో 2 వేలు ఇవ్వడం జరిగిందని ఇప్పుడు మూడు వేలు ఇవ్వబోతున్నామన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్తి స్థాయిలో యువతకు, మహిళలకు, రైతులకు, అన్ని వర్గాలకు ఉపయోగపడేలా మేనిఫెస్టోని విడుదల చేసిన చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికల్లో అధికారం చేపట్టాలంటే ప్రతి ఒక్కరు శ్రమించాలన్నారు. ప్రతి ఇంటికి, గడపగడపకు వెళ్లి వైసిపి నేతల అరాచకాలు, అవినీతిపై తెలియజేయాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్దంగా వుండాలన్నారు. రానున్న ఎన్నికలలో కావలి నియోజకవర్గంలో టిడిపి జెండాని ఎగురవేసి ఈ రాష్ట్రానికి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రతో పాటు పలువురు టిడిపి నేతలు వేదికనలంకరించి మాట్లాడారు.

## మర్రిపాడు జడ్పీహెచ్‌ఎస్‌లో జగనన్న విద్యాకానుక పంపిణీ




**మర్రిపాడు, జూన్12ప్రభాతవార్త:** మర్రిపాడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్లో సోమవారం హైస్కూల్ ప్రధానోపాధ్యారాలు పద్మావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగనన్న విద్యాకానుకను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్రిపాడు మండల వైసిపి మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, భీమవరం సొసైటీ చైర్మెన్ సోమల మాధవరెడ్డి, జెసిఎస్ సచివాలయ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల ఉన్నత భవిషత్ గురించి ఆలోచించి ఆచరణలోకి తెచ్చిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం అందించిన నాణ్యతతో కూడిన విద్యాసామాగ్రిని వైసిపి మండల నాయకులు విద్యార్థులకు అందించారు. ఈకార్యక్రమంలో స్కూల్ చైర్మెన్ దుంపలగడ్డ వెంకటేశ్వర్లు, మర్రిపాడు సర్పంచ్ ఎస్.కె.బీబీజాన్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు జూన్ 12, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని మూలాపేటలో ఉన్న నూరుల్ హుదా అరబిక్ కళాశాల నుండి హజ్ యాత్రకు బయలుదేరుతున్న 150మంది ముస్లిం సోదరులను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిలు సోమవారం వారిని కలుసుకుని శుభాకాంక్షలు తెలియచేశారు. వారితోపాటు దువా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్లు పంపీణి



**సైదాపురం జూన్ 12 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సైదాపురంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జగనన్న విద్యాకానుకలో భాగంగా విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ఎందోటి శారదమ్మ స్కూల్ విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపీణి చేశారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ దయాకర్‌రావు మాట్లాడుతు ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల పట్ల చూపిస్తున్న అభిమానం అపూర్వమని కొనియాడారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి, పేద విద్యార్థుల భవిషత్తుకోసం జగనన్న విద్యాదీవెన కిట్లు అందజేయడం చాలా గొప్పవిషయమని అన్నారు. ముఖ్యమ ంత్రి ఆశయసాధనకోసం ప్రతి బిడ్డ బాగా చదివి ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆయన కోరారు. విద్యాకమీటి చైర్మన్ మల్లారపు నీరజా, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## విద్యార్థుల భవితకు బంగారు బాటలు



**బుచ్చి జూన్ 12 ప్రభాతవార్త** విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేయడానికి పాఠశాల ప్రారంభమైన తొలిరోజే జగనన్న విద్యాకానుక కిట్లు పంపీణి చేశామని బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లు పంపీణి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న సందర్భంగా ఆమె మాట్లాడుతు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి రా ష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థికి డిజిటల్ బోధన అందించడానికి సా ర్ట్‌టివిలు, ఇంటరాక్టివ్ ప్లాట్‌ప్యానల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిని జగన్‌మామ ఆశయాలకు అణుగుణంగా ముందుకు సాగాలని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని అన్నారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.పెంచలశ్యాం, మండల విద్యాశాఖ అధికారి ఎం.దిలీ ప్‌కుమార్, మండల పరిషత్ అద్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు ఎం.సుజాత, జిల్లా రిసోర్స్‌గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్, నగర పంచాయితీ కౌన్సిలర్స్ మోర్ల జయంతి, మల్లారెడ్డి, యానాదిరెడ్డి, రాచూరు సత్యనారాయణ, సిఆర్‌పి ఎస్ మల్లేశ్వర్‌రెడ్డి, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు గుంటూరు వెంకటేశ్వర్లు, ప్యారెంట్స్ కమీటి సభ్యులు లక్ష్మీ, ఉమా, జయలక్ష్మీ, కల్పన, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## మోపర్తి శేషమ్మ మృతదేహానికి నివాళులర్పించిన మాలేపాటి

**కావలి రూరల్, జూన్ 12 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చౌదరిపాళెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మోపర్తి కిషోర్ తల్లి మోపర్తి శేషమ్మ మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సోమవారం వారి నివాసానికి వెళ్లి శేషమ్మ మృతదేహం వద్ద పూలమాల వుంచి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల రాంబాబు, పోకూరు రాంబాబు, బొంతు బ్రహ్మయ్య, కొమటనేని మహేష్, మండవ రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు మాజీ ఎంపిటిసి మాదాల రమేష్, వేణుగోపాల్, గోరంట్ల వెంకట్రావు, కొమటనేని రామస్వామి, మోపర్తి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు 'కాకర్ల' ఆర్థికసాయం



**వింజమూరు, జూన్12ప్రభాతవార్త:** వింజమూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం సమీపంలో నివాసముంటున్న పాములోళ్ళకు ఇంటి నిర్మాణానికి 15వేల రూపాయల వంతున పది కుటుంబాలకు 1,50,000రూపాయలను కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ సోమవారం అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుడిసెలు కూలిపోవడంతో వారి కష్టాలను తెలుసుకున్న సురేష్ వెంటనే స్పందించి తమ ట్రస్ట్ సభ్యులను పంపి సమాచారాన్ని సేకరించి నేరుగా వారికి ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తమ ట్రస్ట్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. ఎవరూ లేని నిరుపేదల కుటుంబాలకు ఆర్థికసాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఆర్థికసాయం పొందిన పాములోళ్ళు మాట్లాడుతూ ఇప్పటివరకు తమకు ఎవరూ ఆర్థికసాయం అందించలేదని , ఇప్పటి వరకు ఆరుబయట విషసర్పాల మధ్య జీవనం సాగించామని , సురేష్ అందించిన సాయంతో తాము సొంత ఇంటిని నిర్మించుకొని జీవిస్తామని ఈసందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత చదువు చదవాలన్నదే జగనన్న ఆశయం

**వింజమూరు, జూన్12ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయమని జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ నల్లగొండ్ల సృజన పేర్కొన్నారు. సోమవారం స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీకి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు విద్యాప్రమాణాలను పెంపొందించేందుకు జగనన్న ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండే జగనన్న విద్యాకానుక , అమ్మఒడి, వసతిదీవెన , విదేశీ విద్య అనేక కార్యక్రమాలను విద్యకోసం అందించి పేద , మధ్య, ధనిక తేడా లేకుండా విద్యార్థులందరికీ విద్యకు అవసరమైన సౌకర్యాలను అందిస్తున్నారన్నారు. విద్యార్థులందరూ జగనన్న విద్యాకానుక కిట్లు తీసుకొని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడాల మధుని సన్మానించిన గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు జూన్ 12, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల.మధుని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి.గిరిధర్‌రెడ్డి ఆదివారం శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మధు గిరిధర్‌రెడ్డిని సన్మానించడం జరిగింది.

## నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేస్తున్న దినేష్‌రెడ్డి

**కొడవలూరు జూన్ 12 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని నార్తరాజుపాలెం, పిఎస్‌ఆర్ కళ్యాణ మండపం నందు సోమవారం తెలుగుదేశంపార్టీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోకు సంబంధించిన అవగాహన సదస్సు ను కోవూరు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తెలుగుదేశంపార్టీ నాయకులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలుతో వివరించే కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాఅతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిది ఆనం వెంకటరమణారెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు జి.వి.ఎన్ శేఖర్‌రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం దినేష్‌రెడ్డి, ఆనం వెంకటరమణారెడ్డి మరియు శెఖర్‌రెడ్డి నియోజకవర్గంలో ప్రతి గ్రామానిక వెళ్లి ప్రజలకు తెలుగుదేశంప్రభుత్వ పథకాలు వివరించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## తేజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన డాక్టర్ నాయుడు



**కావలి రూరల్, జూన్ 12 ప్రభాతవార్త** కావలి క్రిస్టియన్‌పేట మూడవ లైనులో డాక్టర్ దినకర్‌తేజ ఆధ్వర్యంలో అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన తేజ డెంటల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సోమవారం ప్రముఖ సర్జన్, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందుతూ పేద ప్రజలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి కోఆపరేటివ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ గోసల గో పాల్‌రెడ్డి, కాంట్రాక్టర్ పాలవల్లి పద్మనాభరెడ్డి, పంగా వెంగళ్‌రెడ్డి, కె.గోపికృష్ణ, చిట్టిబాబు, వైద్యశాల డాక్టర్ దినకర్ తండ్రి, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## నిరంతరాయంగ సేవలు కొనసాగింపు



**జలదంకి, జూన్12, ప్రభాతవార్త**సమాజమే దేవాలయం ప్రజలేదేవుళ్ళు అన్ననినాదంతో ట్రస్టుద్వారా సేవలలో తరిస్తున్న వైనం తమను ఎంతగానో పులకింపజేస్తుంది. ఇది నరంతరప్రక్రియ ప్రజలు అనారోగ్యబారీనపడి కునారిల్లకుండా ఆరోగ్యంపై సమగ్రఅవగాహన కల్పించి చైతన్యవంతుల్ని చేస్తామని కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ తెలిపాడు. ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకోసం ఏర్పాటుచేసిన సంజీవని ఆరోగ్యరధం సోమవారం జలదంకి విచ్చేసింది. స్తానిక నిమ్మలపల్లి శ్రీనివాసుల రైస్‌మిల్ ఆవరణలో ప్రజారోగ్యం పరీక్షలను ఆయన ప్రారంభించి పర్యవేక్షించారు. పెద్దఎత్తున తరలివచ్చిన రోగులను ఆయన ఆప్యాయతగపలకరించి బాగోగులను అడిగితెలుసుకున్నారు. మీకోసమే ఈరధసేవలు నిపుణులైన వైద్యులు అందుబాటులో వున్నారు. హాయిగ సమస్యలనువారి దృష్టికి తీసుకుపోయి వారిచ్చే సలహాలు స్వీకరించి ఉచిత మందులు పొందాలని సూచించారు. అనంతరం కాకర్ల విలేఖర్లతో విద్య, వైద్యం, ఉద్యోగం కల్పనపై దృష్టిపెట్టి పనిచేస్తామని పేర్కొన్నారు. అందుకు నియోకవర్గంలోని ఎన్.ఆర్.ఐలతో సమగ్రంగ చర్చించి అందరి ప్రమేయంతో కార్యాచరణకు దిగుతామని అన్నారు. ఉదయగిరి తెలుగుదేశంపార్టీ టెకెట్ రేసులో వున్నామని పార్టీ అధినేత నారాచంద్రబాబు, యువగళం రధసారధి లోకేష్‌బాబు ఆశీస్సులతో ముందుకుసాగుతామని స్పష్టచేశారు. టికెట్ దక్కించుకుంటామని నమ్మకముందని ఒకవేళ ఏదైనా కారణాలచేత టికెట్ రాకపోయినా నిరుత్సాహపడక వారి ఆదేశాలకణుగుణంగ మసలుకుంటామని తెలిపాడు. లోకేష్‌బాబు పాదయాత్ర మంగళవారం ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలంనుంచి జిల్లా సరిహద్దులలోకి ప్రవేశిస్తుందని ఈమహాపాదయాత్రను విజయవంతంచేసేందుకు అలుపెరగక కృషిచేస్తామన్నారు. అనంతరం మండల టి.డి.పినేతలతో మెనిఫేస్టో కరపత్రాలను విడుదల చేశారు. ఈసమావేశంలో మండల మాజీ ఉపాధ్యక్షుడు తల్లపనేని మధుసూదన్‌రావు, వేలమూరి మహేశ్వరరెడ్డి, మధు, అంబటి ప్రసాద్‌నాయుడు, కంచర్ల వెంకటేశ్వర్లు కంచి కృష్ణారెడ్డి, గంటా అశోక్ తదితరులు పాల్గోన్నారు.

## నారా లోకేష్ యువగళం యాత్రను విజయవంతం చేయండి



**మర్రిపాడు, జూన్12ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర బుధవారం ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండలానికి వస్తుందని మాజీ మంత్రి ,వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ జిల్లాల్లో పాదయాత్రను ముగించుకొని నెల్లూరుజిల్లాలోకి బుధవారం సాయంత్రం 4గంటలకు ప్రవేశిస్తారన్నారు. కదిరినాయుడుపల్లి జిల్లా సరిహద్దు ప్రాంతం నుంచి పడమటినాయుడుపల్లి గ్రామానికి చేరుకొని రాత్రికి బస చేస్తారన్నారు. గురువారం సాయంత్రం 4గంటలకు పడమటినాయుడుపల్లిలోని క్యాంప్ నుంచి బయలుదేరి చుంచులూరు గ్రామం వద్ద లోకేష్ పాదయాత్ర 1600కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫైలాన్‌ను ఆయన ఆవిష్కరిస్తారన్నారు. అనంతరం చుంచులూరు, గోగులపల్లి, అగ్రహారం, బొమ్మవరం మీదుగా చిలకలమర్రికి చేరుకొని రాత్రికి బస చేస్తారన్నారు. 15వతేదీ సాయంత్రం 4గంటలకు చిలకలమర్రిలో ప్రారంభమై మంగుపల్లి, కామిరెడ్డిపాడు , గౌరవరం మీదుగా సంజీవనగర్‌వద్ద రాత్రికి బస చేస్తారన్నారు. 16వతేదీ సాయంత్రం 4గంటలకు సంజీవనగర్‌నుండి యువగళం పాదయాత్ర ప్రారంభమై సాయంత్రం అనంతసాగరం మండల కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభలో లోకేష్‌బాబు పాల్గొంటారన్నారు. బహిరంగ సభ అనంతరం అనంతసాగరం నుండి మంచాలపల్లి, వరికుంటపాడు, అలుగోడు క్రాస్ , ఉప్పలపాడు మీదుగా వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని పెన్నా నదీ పరివాహక ప్రాంతంలో రాత్రి బస చేస్తారన్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3గంటల నుండి స్థానిక నాయకులతో నేరుగా పరిచయం, సమీక్ష లోకేష్‌బాబు చేస్తారని రామనారాయణరెడ్డి తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధి నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు వేలాదిగా తరలివచ్చి లోకేష్‌బాబుకు ఘనంగా స్వాగతం పలకాలని రామనారాయణరెడ్డి కోరారు. ఈయన వెంట టిడిపి నాయకులు టిబి జనార్ధన్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి, పుట్టం బ్రహ్మానందరెడ్డి, మర్రిపాడు మాజీ ఎంపిపి కటారి రమణయ్య యాదవ్, మాజీ టిడిపి మండల కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పాలం పోలయ్య, మండల టిడిపినాయకులు కృష్ణంపాటి మధుసూధన్‌రెడ్డి, వెలగాల వెంకటేశ్వర్లు, దూబిశెట్టిచిట్టిబాబు తదితరులున్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్లు పంపీణి చేసిన ఎంపిపి



**బుచ్చి జూన్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల హైస్కూల్‌లో జగనన్న విద్యాకానుక కిట్లను ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కార్పోరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో నాడు-నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. అలాగే పాఠశాలలు ప్రారంభోత్సవం నాడు విద్యార్థులందరికి విద్యాకానుక కిట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జగనమామ ఆశయాలకు అణగుణంగా విద్యార్థులందరు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## దళిత, గిరిజన హాస్టళ్లను పునరుద్దరించాలి



**అల్లూరు, జూన్ 12 ప్రభాతవార్త** అల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద దళిత, గిరిజన హాస్టళ్లను పునరుద్దరించాలని సోమవారం దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ అల్లూరు మండల పరిధిలో 25 యానాది కాలనీలు, 20 ఎస్సీ కాలనీలలో ఎక్కువ మంది దళిత, గిరిజనులు నివసిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో గతంలో రెండు సంక్షేమ హాస్టళ్లు వుండేవని తెలిపారు. ఇందులో అనేక మంది యానాదులు, దళిత పిల్లలు చదువుకునే వారన్నారు. పాలకులు సంక్షేమ హాస్టళ్ళను రద్దు చేసి వాటి స్థలాలలో సచివాలయాలు నిర్మిస్తున్నారని తెలిపారు. విడవలూరు మండలంలో ఎస్సీ హాస్టల్, దగదర్తి, బోగోలు ప్రాంతాలలో ఒక్క సంక్షేమ హాస్టల్ కూడా లేకుండా చేశారన్నారు. దీంతో పిల్లలు ఇంటికే పరిమితమై కాలువుల్లో చేప పిల్లలు పట్టుకుంటున్నారన్నారు. దళిత, గిరిజన పిల్లలు విద్యకు దూరమవుతున్నారని కావున తక్షణమే హాస్టల్‌ను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాల్మన్‌రాజు, దానం జోయిష్, ఆత్మకూరి తేజ, ఎస్.ప్రసాద్, డి.ఆనందం, జె.రాఘవులు, దళితులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రమేయంతోనే అక్రమంగా గ్రావెల్ తరలింపు

**బిట్రగుంట, జూన్ 12 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రమేయంతోనే అక్రమంగా గ్రావెల్, ఇసుక మాఫియా దందా జరుగుతోందని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆరోపించారు. బోగోలు ఎంపిడివో కార్యాలయం ఎదుట సోమవారం అక్రమ గ్రావెల్, ఇసుక దందాని అరికట్టాలంటూ మండల టిడిపి శ్రేణులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో జరిగే అక్రమ గ్రావెల్, ఇసుక దందాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కూడా వాటాలు అందుతున్నామని సంచలమైన ఆరోపణలు చేశారు. సియం జగన్మోహన్‌రెడ్డి కావలికి వచ్చినప్పుడు పత్రికల్లో ఈ వార్తలు ప్రచురితమైనా ఆయన స్పందించ లేదంటే ఇందులో ఆయనకు వాటాలు వున్నట్లేనని అర్థమవుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెరువులు, కాలువలు, పొలాలు, గ్రామం చుట్టూ వున్న మైదానాలు సైతం రేయింబవళ్లు తవ్వకాలు మొదలు పెట్టి గ్రావెల్ దోపిడీ చేశారన్నారు. ఇసుక కూడా గ్రావెల్ లాగే అక్రమంగా దోచేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మద్యం మాఫియాకి తొత్తు అయితే కావలి ఎమ్మెల్యే గ్రావెల్ మాఫియాకి తొత్తు అని అన్నారు. ఇకనైనా గ్రావెల్ మాఫియాని అరికట్టేందుకు జిల్లా అధికారులు దిగి రాకపోతే వంటా వార్పు కార్యక్రమం కార్యాలయాల వద్ద చేపట్టి నిరసన వ్యక్తం చేస్తామన్నారు. అక్రమ గ్రావెల్, ఇసుక మాఫియాలో ఎమ్మెల్యే ప్రమేయం లేకపోతే తాను కార్యాలయం దగ్గరే వుంటానని దమ్ము, ధైర్యం వుంటే ఎమ్మెల్యే వచ్చి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. అనంతరం ఎంపిడివో అమ్మిశెట్టి సుబ్బారావుకు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, పార్టీ నేతలు కాండ్ర రఘురామనాయుడు, లక్కాకుల మాధవరావు, యన్నాబత్తిన వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వరరెడ్డి, యర్రం వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్‌జిల్లా వాలీబాల్ విజేత శ్రీరామపురం జట్టు



**బిట్రగుంట, జూన్ 12 ప్రభాతవార్త** బోగోలు మండలం అలిచర్లబంగారుపాలెంలో కాండ్ర సతీష్‌నాయుడు యువనేస్తం వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగిన అంతర్‌జిల్లాల వాలీబాల్ పోటీలలో ప్రకాశం జిల్లా శ్రీరామపురం జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం రాత్రి వాలీబాల్ పోటీలలో విజేతలకు క్రీడల నిర్వాహకుడు కాండ్ర సతీష్‌నాయుడు నగదు బహుమతులు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన శ్రీరామపురంకు 30 వేలు, ప్రకాశం జిల్లా గంజాం ద్వితీయ స్థానం సాధించినందుకు 25 వేలు, నెల్లూరు జిల్లా అలిచర్లబంగారుపాళెం మూడో స్థానంలో నిలిచినందుకు 15 వేలు, నాల్గవ స్థానంలో నిలిచిన బంగారుపాలెం హోమ్ జట్టుకు పది వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవతో పాటు క్రీడలు, ఉపాధి వైపు యువతను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టామని నిర్వహించామన్నారు. అంతకుముందు మత్స్యకార గ్రామాల్లో క్రీడలు నిర్వహించినందుకు సతీష్‌నాయుడుని మత్స్యకార గ్రామకాపులు, యువత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాతనాల దామోదర్ నాయుడు, పీట్ల ప్రత్యూష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మత్స్యకారులను ఆకట్టుకున్నాయి.

## విశ్వనాధరావుపేట ఉన్నత పాఠశాల విద్యార్ధులకు ఆర్టీసి సర్వీసులు నడపండి



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలకు వచ్చే విద్యార్థిని, విద్యార్థుల కోసం ప్రత్యేక ఆర్టీసి సర్వీసులు నడపాలని కావలి ఆర్టీసి డిపో మేనేజర్ ఆర్.శ్రీనివాసరావుకు జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్.కె.నూరుద్దీన్‌లు సోమవారం వినతి పత్రం సమర్పించారు. గతంలో చిన్న చిన్న గ్రా మాలలో 5వ తరగతి వరకు పాఠశాలలు నిర్వహించే వారని అయితే గత విద్యా సంవత్సరం నుండి ఈ పాఠశాలలో 3వ తరగతి నుండి విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలీనం చేసినందు వల్ల తెల్లగుంట, ఉమామహేశ్వరపురం, అల్లిమడుగు, కప్పరాళ్ళతిప్ప, కోవూరుపల్లి, రామస్వామిపాలెం గ్రా మాల్లోని విద్యార్థులకు రవాణా వసతిలేక ఆటోబాడుగులు చెల్లించలేక చదువులకు స్వస్తి చెబుతున్నారన్నారు. ఈ ప్రాంత విద్యార్థుల కోసం ఆర్టీసి సర్వీసు నడిపితే అందరు చదువుకుంటారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆర్టీసి డియం ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## జగనన్న విద్యాకానుకలు పంపిణీ



**బిట్రగుంట, జూన్ 12 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుకలను గ్రామ సర్పంచ్ గందూరు మంజుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రారంభంలో ప్రభుత్వం కార్పొరేట్ విద్య నందించాలనే ఉద్దేశంతో ఈ కానుకలను విద్యార్థులకు అంద జేస్తున్నారని వివ రించారు. ఈ కార్యక్రమం లో జెడ్పీపీటీసి మద్దిబోయిన కీర్తన, పా ఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్ ఠాగూర్, విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. తాళ్ళూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చినమస్తానయ్య, ఎంపిటిసి అమిరిశెట్టి వెంకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త** : గ్రామాల్లోని ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తే అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉండదని సబ్ యూనిట్ ఆఫీసర్ పి. నాగరాజ్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిన ఆరోగ్య కేంద్రం పరిధిలో మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం పెల్లకూరు కాలనీలో ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమ కాటు ద్వారా వస్తుందని, దోమల ద్వారా వచ్చు వ్యాధుల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించేలా ఆరోగ్య సిబ్బంది, ఆశా వలంటీర్లు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్త వారి వారి పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సీహెచ్‌వో నర్సమ్మ, పీహెచ్ఎన్ కృష్ణమ్మ, సూపర్‌వైజర్లు దిలీప్, శ్రీధర్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## దామరమడుగు హైస్కూల్‌లో జెవికె కిట్ పంపిణి



**బుచ్చి జూన్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు హైస్కూల్‌ఓ 2-23-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల విద్యార్థులకు జెవికె కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ విద్యార్థులకు బ్యాగు, టెక్స్ట్ బుక్స్ నోటిబుక్స్, సాక్స్, యూనిఫాం, రాగి జావ గ్లాస్ పంపిణీ చేశారు. హాజరైన విద్యార్థుల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతు ప్రతి రోజు క్రమం తప్పకుండా విద్యార్దులు పాఠశాలకు హాజరు కావాలని అన్నారు. పేద విద్యార్దులు అందరు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను పొంది ప్రభుత్వ ఆశయం నెరవేర్చాలని బంగారు భవిష్యత్తు ఏర్పరచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## స్వమిత్రపై గ్రామసభ



**బిట్రగుంట, జూన్ 12 ప్రభాతవార్త** బోగోలు మండలం ఉమామహేశ్వరపురం గ్రామంలో స్వమిత్ర పథకంపై గ్రామసభ నిర్వహించారు. గ్రామాలలో గృహాలకు రీసర్వే జరిపి వాటిపై అభ్యంతరాలు వుంటే తెలియ జేయాలని గ్రామసభలో ఇవోపిఆర్‌డి శ్రీదేవి తెలిపారు. ఇ ప్పటి వరకు సర్వే నిర్వహించిన 328 గృ హాల జాబితాను పంచాయతీ కార్యదర్శి ల క్ష్మిప్రసన్న చదివి వినిపించారు. అనంతరం ఇవోపిఆర్‌డి ఉ మామహేశ్వరపురం, విశ్వనా ధరావుపేట పంచాయితీల్లోని ఎస్‌డబ్ల్యుపిసి సెంటర్లను తనిఖీ చేశారు.

## పేద విద్యార్ధులకు వరం.. జగనన్న విద్యాకానుక



**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త** : కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కోట్లాది రూపాయలు వ్యయం చేసి జగనన్న విద్యాకానుక పేరిట అందించిన విద్యాపరమైన వస్తువులు వారికి ఎంతో ఉపయోగకరమని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం పెళ్లకూరు కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంతో పాటు ప్రత్యేక రాష్ట్రంలో పనిచేసిన ముఖ్యమంత్రులు ఎవరూ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థులకు మెరుగైన విద్యాపరమైన వస్తువులు అందాలనే ధ్యేయంతో వీటిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. నాడు-నేడు ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మర్చివేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. మన రాష్ట్రంలో విద్యాశాఖలో అమలు చేస్తున్న ఈ ఫథకాలను తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ కూడా తమ రాష్ట్రంలో అమలు చేసేలా చర్యలు తీసుకోవడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా జగనన్న గోరుముద్ద పథకం కింద విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారం కూడా అందజేస్తూ విద్యార్థుల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఒక్క కోవూరు నియోజకవర్గంలో 350 పాఠశాలల్లో ఒకటవ తరగతి 10వ తరగతి వరకు చదివే 26366 మంది విద్యార్థులకు ఒక్కొక్క కిట్టు 2500 రూపాయలు విలువ చేసే ఈ కానుకలను విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. ఒక పండుగ వాతావరణంలా ఈ కార్యక్రమం కొనసాగడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు కూడా ఈ విద్యాకానుకలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ ఎం. పద్మజ, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వివిధ శాఖల ఏఈలు జగదీష్,, వెంటేశ్వర్లురెడ్డి, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ లలిత, ఏపీఎం వెంకటస్వామి, నేతలు చిరంజీవి, కె. ప్రసాద్, అంజన్‌రావు, సుబ్బారెడ్డి, కృష్ణయ్య, సీహెచ్ ప్రసాద్, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం




**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త** : వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉదోనయగులుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేసేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇవ్వడంతో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇనమడుగు, కొడవలూరు, విడవలూరు, యల్లాయపాలెం తదితర ప్రాంతాలకు చెందిన వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు సోమవారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి హామీని ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రికి తమ కుటుంబాలు పూర్తిస్థాయిలో రుణపడి ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డితో పాటు వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు కె. చంద్రకిరణ్, ఏ. వెంకట్రావు, సీహెచ్ సుధాకర్, ఎస్‌కే షఫీ, టి. శ్రీనివాసులురెడ్డి, బాలాజీ ప్రసాద్, డి. మాధవ్, వరప్రసాద్, కళ్యాణ్, రాజేష్, నరసింహారావు, మోహన్‌రావు, సుదన్‌రెడ్డి, నాగయ్య, సూపర్‌వైజర్లు దిలీప్, శ్రీధర్‌లు ఉన్నారు.

## గడపగడపకు ప్రజల స్పందన అపూర్వం



**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త** : ముఖ్యమంత్రి మేదస్సు నుంచి వచ్చిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని శాంతినగర్, కొత్తూరు రోడ్డు , తదతర ప్రాంతాల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు కోవూరు నియోజకవర్గ పరిధిలోని 66 సచివాలయాల ప్రాంతాల్లో 77,196 గృహాలను సోమవారం తిరగడం జరిగిందన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమకు ప్రభుత్వం ఇంతమేర సాయం చేసిందని చెప్పడంతో తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పీఠం ఎక్కడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా ఇంటి ముంగిటకే ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు.




## ఇన్సూరెన్స్ పథకాలు పొదుపు ఎంతో ఉపయోగకరం



**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త** : బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకునే పొదుపు మహిళలు ఇన్సూరెన్స్ తీసుకోవడం వలన భవిష్యత్తులో అవి వారికి ఎంతో ఉపయోగకరమని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ లలిత అన్నారు. కోవూరులోని వెలుగు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో డీఆర్‌డీఏ ద్వారా ఇప్పటికే రెండు మహిళా మార్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, కోవూరులో కూడా ఈ మహిళా మార్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పొదుపు మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడమే కాకుండా క్రమం తప్పకుండా తిరిగి బ్యాంకులకు చెల్లించాలన్నారు. కోవూరు మండలానికి సంబంధించి జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చేసుకుంటున్న 2236 మంది పొదుపు మహిళలకు 35 వేలు చొప్పున రుణాలు అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ నిధులను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేందుకు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీలత, ఏపీఎం వెంకటస్వామిలు ఉన్నారు.

## స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలి



**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త** : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీకి సంబంధించి చంద్రమౌళి గిరిజన కాలనీకి సంబంధించిన స్మశాన వాటిక గత సంవత్సరాల నుంచి ఆక్రమణలకు గురైందని, దానిని వెంటనే ఆక్రమణలు తొలగించాలంటూ ఆ ప్రాంత వాసులు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ద్వారా సోమవారం స్పందనలో కోవూరు తహసీల్దార్ పద్మజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌టీఎఫ్ జిల్లా విభజన విభాగం కార్యదర్శి యాకసిరి లోకసాయి మాట్లాడుతూ ఈ స్మశాన సమస్యను పరిష్కరించేలా రెవెన్యూ అధికారులు తగు చొరవ తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత త్వరలో ఈ సమస్యకు పరిష్కారం చూపి స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేసేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఎఫ్‌కు చెందిన వంశీ, కె. సుధాకర్, సీహెచ్ ప్రసాద్, ప్రవీణ్, శివ, సతీష్, సాయిలు ఉన్నారు. అంతకుముందు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## స్పందన అర్జీలపై అలసత్వం తగదు



**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త** : స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై గ్రామ రెవెన్యూ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని సకాలంలో వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ పరమైన అర్జీలను నిశితంగా పరిశీలించి వాటికి తగు పరిష్కారం చూపేలా చొరవ తీసుకోవాలన్నారు. గ్రామ సచివాలయాల్లో రెవెన్యూ అధికారులు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, తదితరులు ఉన్నారు.

## జూనియర్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో సిల్వర్ మెడల్




**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూనియర్ బాలబాలికల బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 9 నుంచి 11వరకు విజయవాడలోని లయోలా కాలేజీ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ పోటీలో కోవూరు బాలికోన్నత పాఠశాల విద్యార్థిని జి. వైఔజయంతి 60-62 కేటగిరిలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈ రాష్ట్ర స్థాయి పోటీలో సిల్వర్ మెడల్ సాధించి బాలికోన్నత పాఠశాల పేరును మరింత ఇనుమడింపజేసింది. అతేవిధంగా ఈ పోటీల్లో పాల్గొన్న ఏ. జగతిసింగ్, ఎస్‌కే ముతహర్, ఎన్. హర్షిణిలు నాల్గవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహామూర్తి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించి తమకెంతో గౌరవాన్ని తెచ్చిపెట్టారన్నారు. ఇందుకు ప్రధానంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెంకట సుబ్బమ్మలు ఇచ్చిన ప్రోత్సాహం ఉందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కూడా విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

## మేరికి ఆర్ధిక సహాయం



**ఉదయగిరి జూన్ 12 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాళెంగ్రామాంలోని ఎస్‌సి కాలనీకి చెందిన చేవూరి మేరి అ నారోగ్యకారణాలతో ఇబ్బంది పడుతున్న దృ ష్ట్యా ఆమె పరిస్థితులు తెలుసుకున్న జి ఎంకె ట్రస్టు అధినేత గుంటుపల్లి మాల కొండయ్య చౌదరి తక్షణ సాయంగా 5 వేలు నగదు అందజేయడం జరిగింది. ట్రస్టు సభ్యులైన బి .వెంకటేశ్వర్లు, ఎస్‌కె గఫూర్ ల ద్వారా మేరి తల్లి అయిన మరియమ్మ చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. కాలనీకి చెందిన పలువురు పాల్గొన్నారు.